క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట



నేదునూరులో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

అయినవిల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం నేదునూరులో సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ ఆధ్వర్యంలో రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మాగాంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వేటుకూరి సుబ్బారాజు ఆధ్వర్యంలో రూ.38 లక్షలతో నిర్మించిన సొసైటీ భవనాన్ని చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, నాయకులు కాశీ సత్యనారాయణ, జోగి బాబ్జి, కనుమూరి సత్యనారాయణరాజు, వార లక్ష్మీనరసింహరామ్, కుసుమ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందన



భావనను అభినందిస్తున్న రెల్లి యువసేన నాయకుడు రామకృష్ణ

రాజోలు: జాతీయ స్థాయిలో విజయవాడలో జరిగిన సాఫ్ట్ టెన్నీస్ సింగిల్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన క్రీడాకారిణి యర్రంశెట్టి భావనను రెల్లి సంఘ నాయకులు శుక్రవారం అభినందించారు. రెల్లి యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి కామరాజు ఆధ్వర్యంలో భావనను విజయవాడలో కలిశారు. భావనకు సాఫ్ట్ టెన్నీస్‌లో మెరుగైన శిక్షణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సంఘ నాయకులు కుచ్చుల శ్రీను, అల్లం శ్రీను, నీలాపు రామకృష్ణ, వడ్డాది రవి, కొప్పుల నాగేశ్వరరావు, ధనాల సాయి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా పత్రాల పంపిణీ



ఆలమూరులో వైఎస్సార్ ఆసరా మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

ఆలమూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ ఆసరా మంజూరు పత్రాల పంపిణీ జరిగింది. చొప్పెల్ల, మూలస్థానం అగ్రహారం గ్రామాలకు చెందిన సత్యసాయి, సాయిలక్ష్మి డ్వాక్రా మహిళా సంఘాలకు చెందిన ఆసరా పథకం సొమ్ము రూ.4.87 లక్షలు సాంకేతిక కారణాలతో మంజూరు నిలిచిపోయింది. దీనిపై ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ స్పందించి ఆయా డ్వాక్రా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా వెలుగు శాఖకు వివరించారు. దీంతో నాలుగేళ్లకు సంబంధించి వైఎస్సార్ ఆసరా పథకం కింద సత్యసాయి డ్వాక్రా సంఘానికి రూ.1.09 లక్షలు, సాయిలక్ష్మి డ్వాక్రా సంఘానికి రూ 3.78 లక్షలు మంజూరయ్యాయి. ఆ పత్రాలను ఎంపీపీ, ఎంపీడీఓ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.

భగవద్గీత ప్రచార కార్యక్రమం

పి.గన్నవరం: దసరా మహోత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ముంగండ గ్రామంలో ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు శేఖర్‌బాబు, సభ్యులు భరత్, జైరామ్, సత్యనారాయణ, సత్య, శాంతి, సరిత, దేవీరాణి, చిన్నారి పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలి

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లిఖార్జున, పి.భవానీశంకర్ అన్నారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆరోగ్య, ఆశ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాతా భవాని... సరస్వతీ రూపిణీ



కాత్యాయని అలంకారంలో పెదపట్నంలంక కనకదుర్గమ్మ

వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలు

మామిడికుదురు: శ్రీదేవీ శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా చదువుల తల్లి సరస్వతీ దేవిని ఆరాధిస్తూ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పాశర్లపూడిబాడవ కనకదుర్గమ్మ ఆలయంలో శత చండీయాగం, లక్ష కుంకుమార్చన, లక్ష్మీగణపతి అభిషేకాలు, మల్లేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం జరిపించారు. మామిడికుదురు విజయదుర్గమ్మకు కనకాంబరాలతో విశేష అర్చన చేశారు. సరస్వతీ పూజలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పెదపట్నంలంక కనకదుర్గమ్మ కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అప్పనపల్లి దేవత శ్రీకనకమహాలక్ష్మమ్మ ఆలయంలో చైర్మన్ తులా నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతీ పూజలో విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతీదేవిగా కన్యకాపరమేశ్వరి

అంబాజీపేట: స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ వైశ్య సంఘం ఆధ్వర్యంలో సరస్వతీ దేవి పూజ చేశారు. మాచవరంలో శ్రీఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద, అంబాజీపేట పసుపుల మార్కెట్, గంగలకుర్రు పెదగరువులో సరస్వతీ దేవి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రసాదాలు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే పెద్దవీధిలో ఉన్న భేతాళ స్వామి ఆలయంలో విజయ భేతాళునికి, మాచవరం పక్షుల రావిచెట్టు వద్ద శ్రీరాంనగర్‌లో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.



మామిడికుదురు ఆలయం వద్ద అక్షరాభ్యాస పూజలు



అంబాజీపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో విద్యార్థుల పూజలు

కొత్తపేట: స్థానిక బొరుసువారిసావరం కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు. సామూహిక కుంకుమార్చన, సరస్వతీ పూజలు చేశారు. ఏనుగులమహల్ రాజరాజేశ్వరీదేవి (శ్రీచక్ర మహామేరు యంత్రం) ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వాడపాలెం జ్ఞానసరస్వతీదేవి, అయ్యప్పస్వామి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు.

పి.గన్నవరం: స్థానిక శివారు తాటికాయలవారిపాలెంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద రెండు వేల మంది విద్యార్థులచే సామూహిక సరస్వతీ దేవి పూజలను నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రసాదాలు, పెన్నులు, అమ్మవారి ఫోటోలు పంపిణీ చేశారు. అన్న సమారాధన జరిగింది. మానేపల్లిలో అమ్మవారి ఆలయం ప్రాంగణంలో 500 మంది విద్యార్థులు సరస్వతీ దేవి పూజల్లో పాల్గొన్నారు.

ఆలమూరు: నర్సిపూడిలో 600 మంది విద్యార్థులు సరస్వతీ పూజల్లో పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద ఆధ్యాత్మిక, భజనలు ఆకట్టుకున్నాయి.

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో ఏపీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ దువ్వూరి కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఆయనకు ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు స్వాగతం పలికారు. స్వామివారి లడ్డూ ప్రసాదం, చిత్రపటాలను అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అందజేశారు. నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ పాల్గొన్నారు.

ఆత్రేయపురం: ఉచ్చిలిలోని విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్రేయపురంలో బాలాత్రిపుర సుందరీ రాజరాజేశ్వరీస్వామి ఆలయం, కనకమహాలక్ష్మి, మల్లమ్మ, విజయ దుర్గాదేవి, ధ్యాన ధర్మపీఠంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రావులపాలెం: స్థానిక అంకాలమ్మ గుడి వద్ద అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు.



కొత్తపేట బొరుసువారిసావరం ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న మహిళలు, విద్యార్థులు



స్పెషల్ సెక్రటరీ దువ్వూరికి స్వామివారి చిత్రపటం ఇస్తున్న ఏసీ సత్యనారాయణ



తాటికాయలవారిపాలెంలో సరస్వతీ దేవి వ్రతాలు చేస్తున్న విద్యార్థులు



ఉచ్చిలిలో సరస్వతీమాతగా విజయదుర్గాదేవి

ప్రజా సేవలో ముందంజ

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- అవిడిలో అభివృద్ధి పనుల ప్రారంభం

కొత్తపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సేవలో ముందంజలో ఉందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అవిడి గ్రామంలో రూ 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-1 భవనం, రూ.25 లక్షలతో సచివాలయం-2 అదనపు భవనం, పార్కింగ్ షెడ్డు, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే భవనాలను జగ్గిరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ రెడ్డి చంటి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత నాలుగున్నరేళ్ల పాలనలో ఎన్ని కష్టనష్టాలెదురైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. గతంలో ప్రజలు తమ అవసరాల గురించి మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రజలకు పాలన చేరువైందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయన్నారు. ప్రజల ఆర్థికాభివృద్ధి, వారి కళ్లలో సంతోషమే లక్ష్యంగా సీఎం జగన్ ముందుకు వెళుతున్నారన్నారు. తద్వారా 'బాబు అంటే అబద్ధం', 'జగన్ అంటే నిజం' అనే వాస్తవం రుజువైందన్నారు. అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, ఏఎంసీ చైర్మన్ రెడ్డి రవీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యులు దూళి సూరిబాబు, నేతల వెంకటలక్ష్మి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, కొత్తపేట హెచ్‌డీసీ సభ్యుడు పల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



అవిడిలో సచివాలయ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఆర్థిక బలోపేతమే లక్ష్యం

రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అన్నారు. అవిడిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా పథకాల ద్వారా వారికి కలిగిన లబ్ధిని జగ్గిరెడ్డి వివరించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో పేదల ఇంటికి సంక్షేమ వెలుగులు వచ్చాయన్నారు. పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పీకే రావుకు ఎమ్మెల్యే అభినందన

అంబాజీపేట: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పీకే రావును ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం అభినందించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ పీకే రావుకు అపారమైన రాజకీయ అనుభవం ఉందని, ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి సరైన పదవిని కట్టబెట్టిందన్నారు. అనంతరం ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చిట్టిబాబును రావు సన్మానించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, వాసంశెట్టి వరలక్ష్మి, విత్తనాల శేఖర్, ఉందుర్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

- ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేటలో పీకే రావు స్వగృహం వద్ద మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అధ్యక్షతన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఏడుగురికి రూ.6.85 లక్షలు ఇచ్చారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో పీకే రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

నేడు సంధిపూడిలో గడప గడపకూ..

ఆలమూరు: సంధిపూడిలో శనివారం రెండో విడత గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు మోటుపల్లి వెంకన్న, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని అన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా

అంబాజీపేట: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి అంబాజీపేటకు చెందిన పేరి శ్రీనివాస్ రాజీనామా చేశారు. తన తండ్రి పేరి కామేశ్వరరావు (పీకే రావు)కు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించిన నేపథ్యంలో ఒకే కార్పొరేషన్‌లో జోడు పదవులు ఉండరాదనే నైతిక ఆలోచనతో తాను పదవికి రాజీనామా చేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు. తాను వైఎస్సార్ సీపీలో కొనసాగుతానని, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ చెప్పారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

అంబాజీపేట: పుల్లేటికుర్రు శివారు చినలంక వద్ద 19న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అంబాజీపేట పోలీసుల కథనం ప్రకారం.. చినలంకకు చెందిన పెట్టా విజయ్‌కుమార్ కొత్తపేట నుంచి తన స్నేహితుడి మోటారు సైకిల్‌పై ఇంటికి వస్తున్నాడు. ప్రధాన రహదారి క్రాస్ చేస్తున్న సమయంలో ముక్కామల నుంచి కొత్తపేట వైపు వెళుతున్న మోటారు సైకిలిస్టు విజయ్‌కుమార్‌ను బలంగా ఢీకొట్టాడు. దాంతో విజయ్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో అమలాపురం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పి.భగవన్నారాయణ తెలిపారు.

'చంద్రబాబు విచారణ ఖైదీ మాత్రమే..'

మామిడికుదురు: మాజీ సీఎం చంద్రబాబు విచారణ ఖైదీ మాత్రమేనని, అతను నేరస్తుడు కాదని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురులో శుక్రవారం బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి చంద్రబాబుకు మద్దతుగా సంతకాలు సేకరించారు.

రైతు శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: రాష్ట్రంలో రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మండలంలోని వుయ్యూరివారి మెరక గ్రామంలో పీఏసీఎస్ వద్ద రైతులకు మంజూరైన వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. పీఏసీఎస్ చైర్మన్ కంతేటి వెంకటరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పాల్గొని రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ అధికారం చేపట్టాక రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. రైతులను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. జగన్ ఆలోచన నుంచి వచ్చిన రైతు భరోసా కేంద్రాలు ఈ రోజు రైతులకు ఎంతగానో అండగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, సర్పంచ్ ఓగూరి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరివారి మెరకలో రైతుకు వడ్డీ రాయితీ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

అమరవీరులను స్మరించుకుందాం..



పి.గన్నవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

పి.గన్నవరం: పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మమత స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షుడు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పి.గన్నవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలాజీ థియేటర్ నుంచి మూడు రోడ్ల సెంటర్ వరకూ ర్యాలీ జరిగింది. అక్కడ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎస్సై హరికోటి శాస్త్రి మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులను, వారు అందించిన సేవలను మరువకూడదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లా పెదకాపు, తోలేటి సుబ్బారావు, నేలపూడి రామకృష్ణ, కొండా భాస్కరరావు, పోలీస్ సిబ్బంది, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుల్లేటికుర్రులో చోరీ

అంబాజీపేట: పుల్లేటికుర్రులో చోరీ జరిగింది. ఎస్సై ఎ.చైతన్యకుమార్ ప్రకారం.. ఆ గ్రామ మెయిన్ రోడ్డులో కొత్తపల్లి నాగేశ్వరరావు ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. 20 రోజుల కిందట హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుడిని చూసేందుకు వెళ్లారు. శుక్రవారం తిరిగి వచ్చిన నాగేశ్వరరావు ఇంట్లో 25 గ్రాముల బంగారు ఉంగరాలు, గొలుసు, 4 వెండి గ్లాసులు, 2 వెండి పట్టీలు అపహరణకు గురయ్యాయని గుర్తించారు. ఈ మేరకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

కొత్తపేట: వానపల్లి గ్రామానికి చెందిన చిలకలపూడి సత్యవేణికి కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఆమె అనారోగ్యం రీత్యా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దాంతో స్థానిక అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు ఇచ్చిన సమాచారం, వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా జిల్లా సంఘం నాయకులు రూ.35 వేలు సేకరించి శుక్రవారం బాధిత మహిళకు ఇచ్చారు. జిల్లా సంఘ గౌరవాధ్యక్షుడు కర్రి స్వామినాథన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రి సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ చిలకలపూడి కిరణ్, వానపల్లి సొసైటీ ప్రతినిధి మస్కపల్లి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజమే లక్ష్యం

అంబాజీపేట: ఆరోగ్యకర సమాజమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. పుల్లేటికుర్రు-2లో డిప్యూటీ తహసీల్దార్ పి.నాగపద్మలక్ష్మి పర్యవేక్షణలో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం జరిగింది. దీనిని కలెక్టర్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫాస్ట్‌ఫుడ్స్‌కు ప్రజలు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా గురించి సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, ఎంపీటీసీ సభ్యులు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, సొసైటీ అధ్యక్షుడు నందుల ఆదినారాయణ, వాసంశెట్టి చినబాబు పాల్గొన్నారు.

పి.గన్నవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మొండెపులంక గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గుడాల రామారావు ఆధ్వర్యంలో సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దీనిని ఎమ్మెల్యే చిట్టిబాబు పరిశీలించారు. వైద్యాధికారులు వై.శ్రీవల్లి, ఆర్.మౌనిక, కార్తీక్ రెడ్డి, వెంకటేష్‌ల నేతృత్వంలో మొత్తం 372 మందికి వైద్య పరీక్షలు చేశారు.



మామిడికుదురు సురక్ష శిబిరంలో స్థానికులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మామిడికుదురు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంగా లాంటిదని సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ అన్నారు. మామిడికుదురులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కేజే ప్రశాంత్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలతో పాటు ఈసీజీలు తీశారు. పలు విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు అందించారు. ఎంపీటీసీలు వర్ధినేని రాము, నయినాల సీతామహాలక్ష్మి, స్టేట్ డైరెక్టర్ నయినాల సత్యవాణి, కంచి శ్రీరామ్, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, కార్యదర్శి పీవీఎస్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మలికిపురం: ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. లక్కవరంలో సర్పంచ్ కోట పుష్పకుమారి, తహసీల్దార్ ఎల్.నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటైన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.క్రాంతికిరణ్‌తో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లు, ఆరోగ్య సురక్ష కిట్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ మేడిచర్ల సత్యవేణి, మండల ఏఏసీ నల్లి శివకుమార్, మండల జేఎస్‌సీ కన్వీనర్ చింతా రాజబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొడవటి దొరబాబు, సచివాలయ కన్వీనర్ వై.రాంబాబు పాల్గొన్నారు. గూడపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ ఎమ్మెల్యే వరప్రసాదరావు వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. సీఎం జగన్ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. సర్పంచ్ సుందర తాతాజీ, నాయకులు దూది సాయిబాబు, రాపాక వెంకట్‌రామ్, జేఎస్‌సీ కన్వీనర్ రాజబాబు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: కేశవదాసుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మోరి పీహెచ్‌సీ వైద్యాధికారులు శామ్యూల్ ప్రణయ్, పూర్ణ చంద్రకుమార్ సేవలు అందించారు.



లక్కవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా నిలపడమే ధ్యేయం : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అవిడి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రెడ్డి చంటి అధ్యక్షతన జరిగిన సభలో జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడారు. వైద్య, ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర జీవనం గడపాలని సీఎం జగన్ ఆలోచన నుంచి పుట్టికొచ్చిందే ఈ 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమమన్నారు. గత పాలకులు ప్రజాధనాన్ని ఎలా దోచుకోవాలో చూపారని, జగన్ ప్రభుత్వం మాత్రం ప్రజలను ఎలా ఆదుకోవాలో అని చూస్తుందని అన్నారు. అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, ఏఎంసీ చైర్మన్ రెడ్డి రవీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, ఎంపీటీసీలు నేతల వెంకటలక్ష్మి, దూళి సూరిబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, ఏఎంసీ డైరెక్టర్ సాకా జానకిరామరాజు పాల్గొన్నారు.



అవిడిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, జేఎస్‌సీ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు, సచివాలయ కన్వీనర్ కే.చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆలమూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు అన్నారు. చెముడులంక గ్రామ సచివాలయం-2 పరిధిలో తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్పొరేట్ ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణులు ఇ.మౌళి, పి.వసంతలక్ష్మి, అరుణ, స్థానిక వైద్యులు షమీ ఉన్నీసా, ఆర్.మల్లిఖార్జున, పి.భవానీశంకర్, డి.సువర్చల దేవి, శిరీష పాల్గొని 368 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా అందజేశారు. నాయకులు అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, పంచాయతీ కార్యదర్శి యు.రేణుక, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతికుమార్ పాల్గొన్నారు.

రావులపాలెం: పొడగట్లపల్లి-2 సచివాలయ పరిధి వెల్‌నెస్ సెంటర్ వద్ద సర్పంచ్ గంధం దేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 321 మందికి వైద్య సేవలు అందించినట్లు ఎంపీడీఓ జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, ఉప సర్పంచ్ సానబోయిన సత్యవేణి, జానికమ్మ సత్రం చైర్మన్ కొపెల్ల మల్లి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పమ్మి చంటి పాల్గొన్నారు.

రాజోలు: పొన్నమండ సచివాలయం-2 పరిధిలో ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ కుక్కల బేబి కుమారి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ మట్టా శైలజ పరిశీలించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ బి.ఎం.ముక్తేశ్వరరావు, నాయకులు బండారు కాశీ, రాపాక శ్రీను, కుక్కల శ్రీను పాల్గొన్నారు.